

8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

సోమవారం | 20 నవంబర్ 2023 | www.navatelangana.com

కార్మిక పక్షపాతిని గెలిపించండి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు


నవతెలంగాణ - అమీన్‌పూర్

బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం పదేండ్లుగా కార్మికుల వేతనాల గురించి పట్టించుకోలేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ మండే మార్కెట్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల మేనిఫెస్టోలు ప్రజలను బురిడీ కొట్టించేలా ఉన్నాయన్నారు. సీపీఎం పార్టీకి వేసే ప్రతి ఓటు తూటాలా ఉండాలని తెలిపారు. హైదరాబాద్ మహానగరానికి దగ్గరగా ఉన్న ఈ నియోజకవర్గంలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయన్నారు. దీంతో ఈ ప్రాంతమంతా రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలోకి వెళ్లిందని, తెల్లాపూర్ చుట్టుపక్కల గ్రామాలను కలిపి మున్సిపాలిటీ ఏర్పాటు చేశారన్నారు. అమీన్పూర్, బొల్లారం లను మున్సిపాలిటీని కొత్తగా ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతంలో అనేక కంపెనీలు ఉన్న బొల్లారాన్ని పట్టించుకోవడంలో ఎమ్మెల్యే మిగతా 2లో..





ఎన్నికల్లో ధన ప్రవాహం?



- పట్టించుకోని ఎన్నికల కమిషన్
- టార్గెట్ల నేపంతో ఎక్సైజ్ శాఖ గప్‌చుప్

నవతెలంగాణ-ఝరాసంగం

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ధన ప్రవాహం ఏరులై పారుతున్నది. దాదాపు అన్ని పార్టీల నేతలు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారు. డబ్బు పంపిణీతో పాటు మద్యం, ఇతరత్రా బహుమతులను ఎరవేస్తున్నారు. ఈ ప్రయత్నాల్లో భాగంగా కొందరు పట్టుబడుతుంటే మరికొందరు.. గుట్టుచప్పుడు కాకుండా సొమ్మును సరఫరా చేస్తున్నారు. ఝరాసంగం మండల వ్యాప్తంగా చూస్తే గతానికి భిన్నంగా ఇక్కడ డబ్బు, కానుకలు ఓటర్లకు అందజేసేందుకు మిగతా 2లో..

తెలంగాణను నాశనం చేసిన బీఆర్ఎస్

- తెలంగాణలో మతతత్వ పార్టీలకు స్థానం లేదు
- సీపీఎం జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-మద్దూరు



బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేసిందని, మతతత్వ పార్టీల కు తెలంగాణలో స్థానం లేదని సీపీఎం జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి అన్నారు. మద్దూరు మండల లోని మర్మంల, సలాకపురం, ధర్మారం, మద్దూరు గ్రామాలలో సీపీఎం జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి ఆదివారం చేర్యాల మున్సిపల్ కేంద్రంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేశాయని తెలిపారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు అనేది కలగానే మిగిలిపోతుందన్నారు. మతతత్వ పార్టీ బీజేపీకి ఇక్కడ స్థానం లేదన్నారు. సుత్తి కొడవలి చుక్క గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సిపిఎం మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి వర్గ సభ్యులు దాసరి కళావతి, రాళ్ల బండి శశిధర్, బూడిద గోపి, చొప్పరి రవికుమార్ పాల్గొన్నారు.

రెండు కార్లు ఢీ

- ఇద్దరు మృతి.. ముగ్గురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

అతివేగంగా అజాగ్రత్తగా వస్తున్న కారు ఎదురుగా వస్తున్న మరో కారును ఢీకొట్టిన సంఘటన ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి రాణి కంపెనీ వద్ద ఆదివారం



మిగతా 2లో..

ఓటుపై యోగాసనం

నవ తెలంగాణ - సిద్దిపేట

వీఓటీఈ(ఓటు) వేయాలని యోగా శిక్షకులు ఆదివారం ఇంగ్లిష్ లెటర్స్ ఆకారంలో ఆసనాలు వేయించి ఆకట్టుకున్నారు. సిద్దిపేటలో తోట సతీష్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేస్తూ ఓటర్లను చైతన్యం చేస్తున్నారు.



చెరుకు రైతుల్లో ఆందోళన

- ఇతర రాష్ట్రాలకు చెరకు తరలించకుండా కమిషనరేట్ జీఓలు
- ఇక్కడి పరిశ్రమల్లోని సమస్యలు ఎక్కడివక్కడే..
- ఎక్కడ విక్రయించాలో తెలియక రైతుల అయోమయం
- నేడు ఫ్యాక్టరీ ఎదుట చెరుకు రైతుల సమావేశం



వార్త 2లో..

కార్మికులను పట్టించుకోని బీఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా విఫలమయ్యారని వివరించారు.

నన్ను గెలిపిస్తే ప్రజా సమస్యలపై పోరాడతా

పటాన్‌చెరు సీపీఎం అభ్యర్థి మల్లికార్జున్

ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నానని పటాన్‌చెరు సీపీఎం అభ్యర్థి జె.మల్లికార్జున్ అన్నారు. కార్మికుల నుంచి తనకు మద్దతు పూర్తిస్థాయిలో ఉందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న పారిశ్రామిక ప్రాంతమైన పటాన్‌చెరులో కార్మికుల సమస్యలపై వారికి ఏమాత్రం అవగాహన లేదని తెలిపారు. దమ్ముంటే పటాన్‌చెరు మైత్రి మైదానంలో చర్చకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. సీపీఎం అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తే ఇటు కార్మికుల సమస్యలతో పాటు ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలపై నిరంతరం అసెంబ్లీలో పోరాడతానని వివరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన సీపీఎం అభ్యర్థి జె.మల్లికార్జున్‌ను సుత్తి కొడవలి చుక్క గుర్తుపై ఓటు వేసి అత్యధికతో మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడానికి ఆయన ముందుంటారని పేర్కొన్నారు. సభాధ్యక్షులు నాయిని నరసింహారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సీపీఎం నేతలు నర్సింగ రావు, జయరాజు, బి.మల్లేశం, రాజయ్య, పాండురంగారెడ్డి, వాజీద్ అలీ, జార్జ్, రాజు, శాంతకుమార్, వివిధ కంపెనీల కార్మికులు, సిపిఎం నాయకులు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ధన ప్రవాహం?

(మొదటి పేజీ తరువాయి)

యత్నిస్తున్నట్టు తెలిసింది. వివిధ స్థాయిల్లో కీలకంగా వ్యవహరించే నాయకులకు సొమ్ము అందిందని.. వారే ఇంటింటి ప్రచారంలో భాగంగా పంపిణీలో కీలకంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓటర్లకు నేరుగా డబ్బు చేతిలో పెట్టడమే కాకుండా గిఫ్ట్‌ల రూపంలో తాయిలాలు అందిస్తున్నట్టు పలువురు ఆరోపిస్తున్నారు. ప్రచారం కోసమంటూ అభ్యర్థులు పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నారు. ఆ ఖర్చుపై ఎన్నికల కమిషన్ నిబంధనలనూ పెద్దగా పట్టించుకోవడం లేదు. కొన్ని గ్రామాల్లో పోటీ తీవ్రంగా ఉండడంతో.. అక్కడ నేతలు రూ.లక్షల్లో డిమాండ చేస్తున్నట్టు సమాచారం. అనుచరఘుణంతో పాటు ఓటర్లను ఆకట్టుకునేందుకే ఖర్చు భారీగా పెరిగిపోయినట్లు పలువురు నేతలు భావిస్తున్నారు. పలు గ్రామాలలో ప్రచారాలు, మద్యం, భోజనాలు, పెట్రోలు, సభలు, ప్రచార సామగ్రి ఖర్చులు, నజరానాలు, ఓటర్లకు నేరుగా డబ్బు పంపిణీ కలిపితే... అనధికారిక లెక్కల ప్రకారం రూ.10 నుంచి రూ.15 లక్షల వరకు వెచ్చిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే ఆయా పార్టీల మొదటి దశ ప్రచారాలు ముగిసాయి. ఇక రెండోసారి రోడ్ షోలు, ఇంటింటి ప్రచారాలు కొనసాగుతున్నాయి. గట్టి పోటీ ఉన్నచోట్ల ఖర్చు విపరీతంగా ఉంటోంది. గత ఎన్నికల్లో ఓటుకు రూ.500, వేయి అనేలా సాగిన ప్రలోభాల తీరు ఈసారి రెట్టింపు జోరుని చూపిస్తుందనేది రాజకీయ వర్గాల్లోనే జోరుగా చర్చ వినిపిస్తుంది. కనీసం ఒక్కో ఓటుకు రూ.2 వేల చొప్పున ముట్టజెప్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికలు రాగానే కొందరు డబ్బు, ఇతరత్రా వస్తువుల పంపిణీ సాగించడం మామూలే. అయితే.. ఇలాంటి ప్రలోభాల వలలో పడొద్దని ప్రజాస్వామ్యవాదులు ఓటర్లకు సూచిస్తున్నారు. ప్రజాసంక్షేమాన్ని ఆకాంక్షించి.. సమాజ శ్రేయస్సుకు పాటుపడే నేతలనే ఎన్నుకోవాలని స్పష్టం చేస్తున్నారు. ఓటే వజ్రాయుదాం. అలాంటి ఓటును నాయకులు ఆకర్షించే వస్తువులకు, డబ్బులకు లొంగకుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలని ఆకాంక్షిద్దాం.

రెండు కార్లు ఢీ

(మొదటి పేజీ తరువాయి)



చోటుచేసుకుంది. సీఐ జాన్‌రెడ్డి కథనం ప్రకారం.. హైదరాబాదు నుంచి వరంగల్‌కు వెళ్తున్న కారు డ్రైవర్ చంద్రమోహన్ తన కారును అతివేగంగా అజాగ్రత్తగా నడిపాడు. అతి వేగంగా వెళుతున్న కారు డివైడర్‌పైకి ఎక్కి రాంగ్ రూట్లోకి దూసుకువెళ్లింది. ఈ ప్రమాదంలో ఎదురుగా వస్తున్న మరో కారును ఢీకొట్టింది. కారు నదుడుపుతున్న చంద్రమోహన్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఎదురుగా వస్తున్న కారు డ్రైవర్ శనిగరం వెంకట్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడని తెలిపారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరి పరిశీలించారు. ప్రమాదాలకు గల కారణాలను పరిశీలించారు. వెంటనే క్షతగాత్రులను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాదు పంపించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం విషయంలో సురేష్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సీఐ జాన్ రెడ్డి తెలిపారు.

చెరుకు రైతుల్లో ఆందోళన

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్‌లోని ట్రైడెంట్ చక్కెర కర్మాగారం పరిధిలో నెలకొన్న సమస్యలు ఓవైపు కొట్టుమిట్టాడుతుండగానే.. పుండు మీద కారం చల్లినట్టు చక్కర కమిషనరేట్ నిర్వాకం రైతులకు శాపంగా మారనుంది. ఓ వైపు పాత బకాయిలు చెల్లించలేదు. కర్మాగార క్రషింగ్‌పై స్పష్టత ఇవ్వడం లేదు. గిట్టుబాటు ధర చెప్పడం లేదు. ట్రాన్స్‌పోర్ట్ సబ్సిడీ ఊసెత్తకుండా కమిషనరేట్ కార్యాలయం దొంగ చాటుగా తెచ్చిన ఆదేశాలతో రైతులు హతాశులవుతున్నారు. ఇక్కడ ఉన్న చెరుకుని రైతుల ఇష్టాను ప్రకారం ఇతర ప్రాంతాలకు తరలించకుండా ఆదేశాలు జారీచేసి తెలంగాణలోని ఇతర కర్మాగారాలకు తరలించే ప్రయత్నం ఈ ఆదేశాల్లో స్పష్టంగా కనబడుతున్నది. మార్కెట్లో చక్కెర, మొలాసిస్‌కు రేటు బాగా పలకడంతో ప్రైవేట్ కర్మాగారాల క్రషింగ్ అధిక మోతాదులో జరిగి వ్యాపారపరంగా కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చే కుట్ర ఆ జీవోల్లో ఉన్నట్టు రైతులు అనుమానిస్తున్నారు. దొంగ చాటుగా తెచ్చిన ఈ ఆదేశాల ప్రకారం.. ట్రైడెంట్ కర్మాగార పరిధిలోని ఎనిమిది లక్షల టన్నులను ఇతర కర్మాగారాలకు తరలించే అవకాశం అందులో ఉన్నది. గణపతి కర్మాగారానికి 3 లక్షల టన్నులను, కొత్తకోట కర్మాగారానికి 3 లక్షల టన్నులను, గాయత్రి కర్మాగారానికి రెండు లక్షల టన్నులను అనుమతించినట్టు ఆ ఆదేశంలో ఉన్నది. పైకి మంచిగానే కనిపించినప్పటికీ ఇందులో రెండు కుట్రలు ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఒకటి రైతు తన ఇష్టానుసారం తరలించు కొనే స్వేచ్ఛ కోల్పోవడం అయితే.. రెండోది ఎలాంటి గిట్టుబాటు ధర, ట్రాన్స్పోర్ట్ సబ్సిడీ నిర్ణయించకుండా ఇతర ఫ్యాక్టరీలకు నిర్దేశించడం. అందువల్ల స్థానిక చెరుకు రైతులు వెంటనే స్పందించి శనివారం 15 గంటల పాటు అధికారులతో చర్చలు జరిపారు. జీవో వెనక్కి తీసుకుంటామని చెప్పినప్పటికీ అధికారికంగా స్పందించలేదు. మరోవైపు స్థానిక డీసీఎంఎస్ చైర్మెన్ హడావుడి చేస్తూ.. తన కిందిస్థాయి అధికారికి ఒక వినతిపత్రం ఇచ్చి రైతులు ఎక్కడికైనా డైవర్షన్ చేసుకోవచ్చని చెప్పడం నవ్వులపాలైంది. సంబంధిత మంత్రి ఇప్పటివరకు ఈ విషయంపై నోరు విప్పలేదు. కమిషనరేట్ కార్యాలయం కూడా స్పందించలేదు. ఇలాంటి క్రమంలో సోమవారం రైతులు కర్మాగార పరిధిలో కార్మికులతో కలిసి సమావేశం కానున్నారు. సమావేశంలో అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అంటున్న రాష్ట్ర ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యంపై చర్చించనున్నారు. ముఖ్యమంత్రి జహీరాబాద్ రాక సందర్భంగా ఎట్టి పరిస్థితిలో ఆయన దృష్టికి సమస్య పోయే విధంగా ఉద్యమించాలని, సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి సహకరిస్తాడని రైతులు ఆశిస్తున్నారు. ఆదేశాలలో పేర్కొన్నట్టు జహీరాబాద్ చెరుకు డైవర్షన్ వల్ల ప్రభుత్వానికి ఆదాయం కోల్పోతున్నట్టు పేర్కొన్నారు. ఇది ఎంత దుర్మార్గమైన ప్రభుత్వ విధానమో అర్థమవుతుంది. ఈ విషయంపై ఇప్పటివరకు ప్రభుత్వం దాచిపెట్టినప్పటికీ ప్రత్యక్ష, పరోక్ష పన్నుల ద్వారా ఒక ఎకరా చెరుకు రైతు పంటతో ప్రభుత్వానికి రూపాయలు పదివేల వరకు ఆదాయం వస్తున్నట్టు గణంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వం కర్మాగార క్రషింగ్‌కు అవసరమైన ఆర్థిక సదుపాయం కల్పించి వెంటనే ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

అబ్జర్వర్లు ముందస్తుగా పరిశీలించాలి



నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్

క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లను ముందస్తుగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సూచించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆధ్వర్యంలో ఆదివారం సమీకృత జిల్లా కార్యలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జనరల్ అబ్జర్వర్ జయశ్రీ ఎస్.భోజ్, జనరల్ అబ్జర్వర్ మన్మోహన్ ప్రసాద్ సమక్షంలో జిల్లాలోని క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు నియమించిన మైక్రో అబ్జర్వర్లకు జిల్లా మాస్టర్ ట్రైనింగ్ అధికారులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈవీఎం మిషన్లలో బ్యాలెట్ యూనిట్ వివి ప్యాట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ అనుసంధానం, ఆపరేట్ చేసే విధానం, పోలింగ్ డే రోజు మాక్ ప్రక్రియ గురించి పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లో పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి మూమెంట్‌ను కలెక్టరేట్ కార్యాలయంలో వీక్షించడం, స్టోరేజ్ చేస్తారని తెలిపారు. రెండు రోజులపాటు శిక్షణ తరగతుల్లో ప్రతి ఒక్క మైక్రో అబ్జర్వర్ పాల్గొని మాస్టర్ ట్రైనర్ తెలిపిన విధంగా ఎలాంటి సందేహాలున్నా నివృత్తి చేసుకొని 100 శాతం శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో లిడ్ బ్యాంక్ మేనేజర్ మరియు మైక్రో అబ్జర్వర్ నోడల్ ఆఫీసర్ సత్యజిత్, ఎలక్షన్ సూపర్డెంట్ రామేశ్వర్ పాల్గొన్నారు.

పోలీస్ చెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్ట భద్రత

నవ తెలంగాణ హవేలీ ఘనపూర్



సాధారణ ఎన్నికల్లో భాగంగా హవేలీ ఘనపూర్ మండలం పోచంరాల్ వద్ద గల పటిష్ట భద్రత కోసం పోలీస్ చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశామని జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని సాయుధ దళాలకు, తనిఖీ బృందాలకు పలు సూచనలు చేశారు. చెక్‌పోస్ట్ వద్ద గల సీసీ కెమెరాలు, 24 గంటలు పని చేయాలని, ప్రతి వాహనాన్ని కచ్చితంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అనంతరం హవేలీఘనపూర్ మండలంలోని ఔరంగాబాద్ తండా, కొచ్చెర్వు తండా, లింగాపూర్ తండా, పాటిగడ్డ తండాల్లో జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ్ కుమార్ పర్యటించారు . ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటును వినియోగించుకోవాలని అన్నారు. యువకులు నూతన ఉత్సాహంతో ఓటు వేయాలన్నారు. జిల్లాలో బీఎల్ఓలు ఓటర్లకు స్లిప్పు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ ఎన్నికల నియమావళి తెలుసుకోవాలన్నారు. సీవిజిల్ ఆప్, టోల్ ఫ్రీ నెంబర్ 1950 ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరంచారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురిచేస్తే సీవిజిల్ ఆప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మర్మముల గ్రామంలో కాంగ్రెస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు సుందరగిరి సత్యనారాయణ గౌడ్, నాయకులు శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు

జిల్లా రాజకీయాలను శాసించిన నేతలు

నవతెలంగాణ- గజ్వేల్





నిన్న మొన్నటివరకు గజ్వేల్ రాజకీయాలు శాసించిన ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మణికొండ లక్ష్మి కాంతారావు, మాజీ ఎమ్మెల్సీ దివంగత మాదాటి రంగారెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయాలను కొన్ని దశాబ్దాలపాటు శాసించారు. కాంగ్రెస్, టిడిపి, జనతా పార్టీలకు ఉమ్మడి జిల్లా స్థాయిలో నాయకత్వం వహించిన రాకుండా జాతీయ, రాష్ట్రస్థాయి నాయకత్వాలను ఈ ఇరువురు నేతలు ప్రభావితం చేశారు. 1957 నుండి 2004 వరకు ఇరువురు నేతల రాజకీయ ప్రభావం అంతా ఇంతా కాదు. కాంతారావు, రంగారెడ్డి గజ్వేల్ నియోజకవర్గం ప్రాంతానికి చెందినవారు. ఒకరు కాంగ్రెస్ వైపు, మరొకరు తెలుగుదేశం జనతా పార్టీ వైపు ఉంటూ రాజకీయాలు చేశారు. గజ్వేల్ ఎస్సీ నియోజకవర్గ కావడం వల్ల ఈ ఇద్దరు నేతలు శాసనసభలో అడుగుపెట్టలేకపోయారు. ఒకరు జిల్లా పరిషత్ చైర్మన్గా, మరొకరు ఎమ్మెల్సీగా కొంతకాలం పనిచేశారు. తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీలో ఉమ్మడి మెదక్ జిల్లాలో పది అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంటు స్థానాల్లో అభ్యర్థులను ఇరువురు నేతలు సూచించిన వారికే పార్టీ అధిష్టానం ముగ్గు చూపేది. దాదాపు ఐదు దశాబ్దాలు జిల్లా రాజకీయాలను శాసించారు. అప్పట్లో తెలుగుదేశం పార్టీలో కీలకంగా ఉన్న మంత్రి కర్ణం రామచంద్రరావు తో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాంతారావు అత్యంత సన్నిహితంగా పనిచేసేవారు. మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరాగాంధీతో మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి అత్యంత సన్నితంగా ఉండటంతో పాటు జిల్లాలో కాంగ్రెస్ నాయకులు మాజీ స్పీకర్ రామచంద్ర రెడ్డి, మాజీ ఎంపీ బాగా రెడ్డితో చర్చించి ఎంపీలు, ఎమ్మెల్యేలను నిర్ణయించేవారు. కానీ ఇందిరాగాంధీ మాత్రం రంగారెడ్డి నిర్ణయాన్ని స్వాగతించేది. 1955 నుండి 2004 వరకు ఎస్సీ నియోజకవర్గంగా గజ్వేల్ స్థానం కొనసాగింది. టిడిపి నుండి కొండపాక మండలం ఎర్రవల్లికి చెందిన అల్లం సాయిలు మినహా సంజీవరావు, డాక్టర్ విజయ రామారావు స్థానికేతురులు కావడంతో కాంతారావు చెప్పింది వేదం అని ముందుకు సాగింది. కాంగ్రెస్ పార్టీలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన సైదయ్య గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామం చెందినవాడు కాగా 1989 నుండి 2004 వరకు మాజీ మంత్రి గీతారెడ్డి స్థానికేతురులుగా ఉండడంతో గీతారెడ్డికి, మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డికి విభేదాలు ఉండేటివి. వీటి ద్వారా 1994,1999 అసెంబ్లీ ఎన్నికల్లో గీతారెడ్డి ఓటమికి రంగారెడ్డి తన రాజకీయ చతుర్లతో ఇతరులతో చేతులు కలిపారు. టిడిపిలో 1983 లో అల్లం సాయిలు గెలుపొంది 1985లో మళ్లీ ఉప ఎన్నికలు వచ్చాయి. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాంతారావు ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బెజ్జం సంజీవరావును రంగంలో దించి విజయం సాధించారు.1989. సిట్టింగ్ ఎమ్మెల్యే సంజీవరావును మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాంతారావు విభేదించడంతో సంజీవరావు ఓటమి పాలయ్యారు.1994 అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త వ్యక్తి విజయ రామారావు ను కాంతారావు తీసుకొచ్చారు. ఆ ఎన్నికల్లో టిడిపి నుండి విజయ రామారావు గెలుపుకు కృషి చేసి విజయం సాధించారు.1994.లో సెట్టింగ్ ఎమ్మెల్యే విజయ రామారావుకు టికెట్ రాకుండా 1999.లో. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సంజీవరావును మళ్ళీ రంగంలో దించి గెలిపించారు.2004.లో గీతారెడ్డిని కాంగ్రెస్ నుండి రంగంలో దించి గెలుపు రంగారెడ్డి కృషి చేశారు. కాంతారావు ,రంగారెడ్డి రెండు పార్టీలుగా కాకుండా రెండు వర్గాలుగా వ్యక్తులు ముందుకు వెళ్లారు. ఇక్కడ పార్టీల ప్రభావం కన్నా వ్యక్తుల ప్రభావం ఎక్కువగా ఉండేది. ప్రస్తుతం మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి కొంతకాలం కింద చనిపోయారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి ముఖ్యనాయకులుగా మణికొండ కాంతారావు కొనసాగుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు వరుసకు బావ అవుతారని కుటుంబ సభ్యులు తెలిపారు. కెసిఆర్ గజ్వేల్ కు రావటానికి కారణం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మణికొండ లక్ష్మి కాంతారావు ముఖ్యపాత్ర పోషించినట్లు రాజకీయ చెప్పుకుంటారు.2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ గెలుపు పనిచేసిన ముఖ్యపాత్ర పోషించిన కాంతారావు ప్రస్తుతం ఎన్నికల్లో సైతం కీలకపాత్ర పోషిస్తున్నారు. ఆయన అనుచరులుగా చెప్పుకునే కొందరు నాయకులు బిజెపి వైపు వెళ్లడంతో కొంత అసంతృప్తి గురైనప్పటికీ కెసిఆర్ గెలుపు కోసం నియోజకవర్గంలో ముఖ్య నాయకులతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారు. 60 సంవత్సరాల రాజకీయాల్లో కాంతారావు మాటను పక్కకు పెట్టే నాయకులు ఎవరూ లేరని చెప్పాలి. కాంతారావు మాట ఎవరు జవదాటలేదు. కాగా కాంతారావు, రంగారెడ్డిల నిర్ణయాలు ఉమ్మడి మెదక్ జిల్లాలో రాజకీయంగా అనేక ప్రభావితం చేశాయని రాజకీయ పరిశీలకులు ఇప్పటికే చర్చించుకుంటారు.

సంవత్సరం గడిచినా ప్రారంభంకాని పనులు

- పట్టించుకోని పాలకులు అధికారులు
- పట్టించుకోవాలని మండల రైతుల వేడుకోలు



నవతెలంగాణ-నిజాంపేట

కాళేశ్వరం నీటితో నిజాంపేట, రామాయంపేట మండలాలను సస్యశ్యామలం చేయాలని ఏకైక లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నప్పటికీ కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం వలన పనులు జరగడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కాల్వలలో గడ్డి మొలుస్తుండడంతో రైతులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. మల్లన్న సాగర్ నీటితో రామాయంపేట, నిజాంపేట మండలంలోని చెరువు కుంటలను నింపి 19 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే ఏకైక లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నప్పటికీ పాలకుల, అధికారుల కాంట్రాక్టర్ల సమన్వయ లోపంతో పనులు జరగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మల్లన్న సాగర్ కాల్వ నిజాంపేట మండలంలోని నార్లాపూర్ గ్రామంలో ప్రారంభించి తిప్పనగుల్ల బచ్చు రాజు పల్లి, నందిగామ, శివారు ప్రాంతాలలో కాల్వపనులు చేస్తూ అక్కడక్కడ బ్రిడ్జిలను పూర్తి చేయకుండా పనులను నిలిపివేయడం జరిగింది. కాల్వ పనులు ప్రారంభించి 3 సంవత్సరాలు అవుతున్నప్పటికీ కాల్వ పనులు నేటికీ పూర్తికాక రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మల్లన్న సాగర్ కాల్వ పనులు పూర్తిచేసి చెరువులను నింపే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధి లేకనే నామినేషన్

గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా
స్వతంత్ర అభ్యర్థి స్వామి



నవతెలంగాణ-నిజాంపేట

మండలం ఎలాంటి అభివృద్ధి జరగకపోవడం వల్లనే తాను స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశానని కొమ్మాట స్వామి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు అవుతున్నప్పటికీ నిజాంపేట మండలం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మెదక్ లో ఉన్న కార్యాలయాలు, విద్యాలయాలను తరలించి మెదక్‌కు అన్యాయం చేశారన్నారు. మహిళా డిగ్రీ కళాశాల, లేబర్ కోర్టు, ఫారెస్ట్ సర్కిల్ కార్యాలయం, మార్క్ఫెడ్ కార్యాలయం, బ్యాంకింగ్ రీజినల్ కార్యాలయం, హార్టికల్చర్, పంచాయతీ రాజ్ ఎస్సీ కార్యాలయం, డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం, పోస్టల్ డివిజన్ కార్యాలయం, ఇరిగేషన్ కార్యాలయం, ఆర్ అండ్ బి, ఈఈ కార్యాలయాలు లేక మెదక్ నియోజకవర్గ ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అదేవిధంగా నిజాంపేట మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్టాండు, జూనియర్ కాలేజ్, గురుకుల పాఠశాల, కస్తూర్బా హాస్టల్, కూరగాయల మార్కెట్, వీటన్నింటినీ 10 సంవత్సరాలలో కట్టించాల్సి ఉండగా, నేటికీ కట్టించలేకపోయారన్నారు. అందుకే మెదక్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశానన్నారు. ప్రజలు తనను గెలిపిస్తే మెదక్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా సేవ చేస్తానన్నారు.

విజయభేరి సభకు 5 వేల మంది తరలింపు

శివంపేట మాజీ సర్పంచ్ నవీన్ గుప్తా



నవ తెలంగాణ-నర్సాపూర్

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నర్సాపూర్‌లో సోమవారం నిర్వహిస్తున్న విజయభేరి భారీ బహిరంగ సభకు శివంపేట మండలం నుంచి 5 వేల మంది కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను, ప్రజలను తరలించనున్నట్లు కాంగ్రెస్ జిల్లా నాయకులు శివంపేట మాజీ సర్పంచ్ నవీన్ గుప్తా తెలిపారు. ఆదివారం మండల కేంద్రమైన శివంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విజయభేరి సభకు శివంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వికలాంగులకు, వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్

నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలో దరఖాస్తు చేసుకున్న వారికి పోస్టల్ బ్యాలెట్‌లను అందజేశారు. ఎన్నికలలో భాగంగా పోలింగ్ బూత్‌కు వెళ్లలేని వృద్దులకు, వికలాంగులకు "పోస్టల్ బ్యాలెట్" వెసులుబాటును కల్పించింది. మండల వ్యాప్తంగా 38 మంది 19, 20 తేదీలలో ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటు హక్కును వాడుకోనున్నారు. ఈ పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ మండల తహశీల్దార్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఒక రాజకీయ పార్టీ నుంచి ఒక బూత్ ఏజెంట్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం స్థానిక అధికారులు, ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో జరుగుతుంది.





బీఆర్ఎస్‌కు ఓటేస్తే బతుకులు ఆగమే



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే మన బతుకులు ఆగమేనని మైనంపల్లి రోహిత్ అన్నారు. చిన్నశంకరంపేట్ మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి రోహిత్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆదివారం టీ మాందాపూర్, కామారం, కామారం తండా, మైదాకుపల్లి, అంబాజీపేట, గజగట్లపల్లి, ఎస్ కొండాపూర్ గ్రామాలలో డప్పు సప్పులతో బోనాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కామారం గ్రామంలో పోతరాజు విన్యాసాలతో డప్పు చప్పులతో బోనాలు తీసి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి దోచుకొని దాచుకున్నారే తప్ప నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మన బతుకులు మారుతాయన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాజిరెడ్డి, గంగా నరేందర్, శ్రీమాన్ రెడ్డి, అరుణ, గడీలసుధాకర్ అయాగ్రామాల సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భజనలతోనే.. భక్తి మార్గం

సంతృప్తికరంగా ఆత్మకూరు భజన పాటలు
తనదైన శైలిలో గుర్తింపు చాటుకున్న సిరిపురం రాజుకు
నాటి కలలకు నేటి తరాలకు జీవం



నవతెలంగాణ-కొల్చారం

భజనలతోనే భక్తి మార్గం ఉంటుందని భజన మండలి సభ్యులు సిరిపురం రాజు అన్నారు. అందుకోసం ఆధ్యాత్మిక భావనతో భజనలు నిర్వహించుకోవాలని దాంతో మనశ్శాంతత దొరుకుతుందని రాజు తెలిపారు. ఆదివారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు. భజన భక్తికి మార్గదర్శకుడు సంగారెడ్డి జిల్లా ఆత్మకూరు గ్రామానికి చెందిన గురుమూర్తి శ్రీ చిర సంజీవులు అని తెలిపారు. ఆయన దీవెనలతో దాదాపు 20 సంవత్సరాలుగా భక్తి శ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నాటి కలలు ఇంతటితో ఆగిపోకుండా నేటి తరాలకు ఆదర్శంగా నిలిపేందుకు తమవంతు కృషి చేస్తున్నా మన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏ గ్రామంలోనైనా ఆహ్వానం మేరకు భక్తిపరమైన పాటలతో తనదైన శైలిలో భజనలు చేయడం సంతృప్తినిస్తుందన్నారు. రోజు వారి పనులతో పాటు రాత్రి వేలల్లో ఆలయాల్లో కాసేపు భక్తి శ్రద్ధలతో భజనలు చేసినట్లైతే మానవ జీవితంలో మనస్సుకు మనశ్శాంతి దొరుకుతుందన్నారు. మానవ జీవితంలో ఆస్తులు అంతస్తులు శాశ్వతం కాదని మానవ సంబంధాలే ముఖ్యమన్నారు. మానవతా దృక్పథంతో మెలిగినప్పుడే తగిన గుర్తింపు ఉంటుందని, భజనలతో భక్తి మార్గం పెరిగి చెడు అలవాట్లకు దూరంగా ఉంటామన్నారు. తద్వారా ఆరోగ్యంగా ఉంటామన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే మెదక్ అభివృద్ధి

ఓట్లేసి గెలిపించిన ప్రజలను ఒదిలేసి వెళ్ళిన చరిత్ర మైనంపల్లిది
బర్రెకు గొర్రెకు తేడా తెల్వని వ్యక్తి రోహిత్
ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్

గత ప్రభుత్వాల్లో జరుగని అభివృద్ధి కేవలం పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సాధ్యమైందని మెదక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మెదక్ మండల పరిధిలోని వెంకటాపూర్, రాజ్ పల్లి, బాలనగర్, తండా, చిట్యాల, జానకంపల్లి గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే అసైన్డ్ భూములకు చట్టం తెచ్చి పూర్తి హక్కులు కల్పిస్తామన్నారు. గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా మైనంపల్లి హన్మంతరావును ప్రజలు గెలిపిస్తే మెదక్ ప్రజలను వదిలేసి వెళ్లి, పట్టించుకున్న పరిస్థితి లేదని తెలిపారు. ఇప్పుడు అతని కుమారుడిని ఇక్కడ పోటీ చేయించడం విడ్డూరంగా ఉందన్నారు. గొర్రెకు, బర్రెకు, మోటర్‌కు, మీటర్‌కు తేడా తెలియని వ్యక్తికి మెదక్ అప్పచెబితే తండ్రిలాగే అతడూ మెదక్‌ను వదిలేసి పోతాడని వాపోయారు. మెదక్ మరింత అభివృద్ధి చెందాల్సి ఉందని, బీఆర్ఎస్ పాలనలోనే అది సాధ్యమవుతుందన్నారు. తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో జడ్పీ వైస్ చైర్మన్ లావణ్యరెడ్డి, ఎంపీపీ యమున జయరామ్ రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ అంజాగౌడ్, మాజీ జడ్పీటీసీ కిషన్ గౌడ్, సర్పంచ్ లు వికాస్, రాజ్యలక్ష్మి, హేమలతారెడ్డి, నాయకులు రవి, ఎలక్షన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు నర్సాపూర్‌కు రేవంత్ రెడ్డి రాక

సభ ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం విజయభేరి భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, నాయకులు ఆంజనేయులు గౌడ్, సువాసిని రెడ్డి, శేష సాయి రెడ్డి, రవీందర్ రెడ్డిలు తెలిపారు. నర్సాపూర్ పట్టణ సమీపంలోని వెల్దుర్తి వెళ్లే మార్గంలో నిర్వహిస్తున్న విజయభేరి సభ ఏర్పాట్లను ఆదివారం వారు సందర్శించి పరిశీలించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విజయభేరి భారీ బహిరంగ సభకు పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రానున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు,. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం, అశోక్, రామ గౌడ్, శ్రీనివాస్ గుప్తా, నరేందర్ రెడ్డి, ఉదయ్, మణిదీప్, శ్రీపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. మెదక్ నియోజకవర్గ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావును గెలిపించాలని ఇంటింటా తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మెదక్ నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 6 గ్యారంటీలను 100 రోజుల లోపల అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ మసూద్ అలీ, ఏ మోహన్ రెడ్డి, ఆర్ మహేందర్ రెడ్డి, రంగ రమేష్, కుంచెన రాజు, కాకెళ్లి రాజు, బేగరి తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మెదక్

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మెదక్ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆదివారం హైదరాబాద్ మేడ్చల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో యూనివర్సల్ 369 షోటోకాన్ కరాటే వారు సీఎంఆర్ మెమోరియల్ 2వ జాతీయ స్థాయి కరాటే పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మెదక్ విద్యార్థులు పథకాలు సాధించినట్లు రెంజుకి షాటోకాన్ కరాటే ఇండియా వ్యవస్థాపకులు, సీనియర్ కరాటే మాస్టర్ నగేష్ తెలిపారు. కరాటే పోటీలకు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి 1500 మంది విద్యార్థలు పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీలలో పృథ్వీక, సుహానిక, తన్వి, శ్రేయన్, కార్తీక్ బంగారు పథకాలు సాధించినట్లు తెలిపారు. పోటీలకు దినకర్ కొచ్‌గా ఉన్నారని తెలిపారు.



అభివృద్ధియే సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదిస్తుంది

నవతెలంగాణ-గజ్వేల్



అభివృద్ధియే సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదిస్తుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ రజిత గౌడ్ అన్నారు. ఆదివారం వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి ఆమె మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, గజ్వేల్‌లో వేరే పార్టీకి స్థానం లేదన్నారు. 50 సంవత్సరాలు కాంగ్రెస్ పరిపాలించిందని, 20 సంవత్సరాలు టిడిపి పరిపాలించిందని గజ్వేల్ అభివృద్ధి అనుకున్న స్థాయిలో జరగలేదని, 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గజ్వేల్ నుంచి పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారని అదే స్థాయిలో గజ్వేల్ అభివృద్ధి చేశారన్నారు. ఒక సీఎం గజ్వేల్ నుంచి మూడు సార్లు పోటీ చేస్తున్నారంటే చిన్న విషయం కాదని గజ్వేల్ ప్రజలు తెలుసుకోవాలన్నారు. కేసీఆర్ పైనే గజ్వేల్ ప్రజల దీవెన ఉంటుందన్నారు.

ఎస్‌జిఎఫ్ స్విమ్మింగ్ జాతీయ క్రీడలకు రితీష్‌రాజ్ ఎంపిక

నవతెలంగాణ-సిద్దిపేట



హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ అండర్ 19 రాష్ట్రస్థాయి క్రీడలలో రితీష్ రాజ్ బ్యాక్ స్ట్రోక్ 200 మీటర్ల ఈవెంట్లో ద్వితీయ స్థానం సాధించి, జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక ఇవ్వడం జరిగిందనీ జిల్లా సిమ్మింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుండి ప్రవీణ్, అండర్ 19 హెచ్.జి.ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సమ్మయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ వెంకటేష్, ఫిజియో సామలేటి మహేష్, వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్, భరత్ రెడ్డి, రవీందర్, దేవరాజ్, ప్రేమ్, రంగనాథ్, హరిబాబు, శ్రీనివాస్, నరేష్ రితీష్‌ను అభినందించారు.

హరీశ్‌రావుకే మా మద్దతు

నవతెలంగాణ-సిద్దిపేట



మంత్రి హరీశ్‌రావుకి జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతుగా పొన్నాల గ్రామంలోని భూ విల్లాస్‌లో ఉన్న కుటుంబాలు అందరూ కలిసి హరీశ్‌రావుకి మద్దతు ప్రకటించారని మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెరుగు రాజనర్సు తెలిపారు. సిద్దిపేట వీర సావర్కర్ సేవా సమితి, నంగునూర్ మండలంలోని ముదిరాజ్ కులస్తలందరం మంత్రి హరీశ్‌రావు వెంటే అని, బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారన్నారు. వెంకటేష్, అధ్యక్షులు సురేందర్ రెడ్డి, గాలి రమేష్, శ్రీకాంత్, సతీష్ పాల్గొన్నారు.

ప్రజలే హరీశ్‌రావుకు బలం

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్



పచ్చటి పల్లెల్లో నిప్పులు పెట్టాలని కాంగ్రెస్ చూస్తుందని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని గ్రామాలలో హరీశ్‌రావుకు మద్దతుగా సూడా చెర్మెన్ మారెడ్డి, ఎంపీపీ శ్రీ దేవి రామచంద్రరావు, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్ బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, హరీశ్‌రావు సహకారంతో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఇది బీఆర్ఎస్‌తోనే సాధ్యం పడుతుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్ర యాదయ్య, వైస్ ఎంపీపీ యాదయ్య, సర్పంచ్ నిరటి కవిత రవీందర్, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు, మాజీ సర్పంచ్ అల్లం శ్యామల కిషన్, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సంజీవరెడ్డి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నంగునూరు



గ్రామానికి చెందిన సుంచనకోట యాదగిరి, దండు మల్లయ్యలు ఇటీవలే మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను ఆదివారం సర్పంచ్ మమత జయపాల్ రెడ్డి పరామర్శించి సుంచన కోట యాదగిరి కుటుంబానికి రూ.10 వేలు, దండు మల్లయ్య కుటుంబానికి రూ.5వేలు అందజేశారు. ఎంపీటీసీ కోల సునిత మహేందర్ గౌడ్ మృతుడు దండు మల్లయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించారు. మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు చౌడుచర్ల జయపాల్ రెడ్డి, నంగునూరు నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మెన్ కోల మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఉల్లి మల్లయ్య్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కనకయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సానాదుల బాల పోచయ్య, బడే రాజయ్య, నంగునూరు రైతు బంధు సమితి అధ్యక్షులు కోల సతీష్ గౌడ్, కోల శ్రీధర్‌గౌడ్, యూత్ అధ్యక్షులు గౌరబోయిన స్వామి, దేవులపల్లి కృష్ణ పాల్గొన్నారు.

గజ్వేల్‌లో బీఆర్ఎస్ భారీ ర్యాలీ

నవతెలంగాణ-గజ్వేల్



పట్టణంలో గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి సీఎం కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించాలని ఆదివారం బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి సర్పంచులు ఎంపీటీసీలు ఉపసర్పంచ్ బూత్ కమిటీ నాయకులు కదిలివచ్చారు. స్థానిక కోట మైసమ్మ దేవాలయం నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు, ఇంద్ర పార్క్ కోట మైసమ్మ, ప్రజ్ఞాపూర్ గజ్వేల్ ప్రధాన రహదారి, ముత్రాజ్పల్లి అంబేద్కర్ చౌరస్తా వరకు బీఆర్ఎస్ కార్యకర్తలు కేసీఆర్‌ను గెలిపించాలంటూ నినాదాలతో పట్టణమంతా మారుమోగింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో ఎట్లున్నం

గజ్వేల్ నేతలతో సీఎం కేసీఆర్ ఆరా
అసెంబ్లీ ఎన్నికల ప్రచారాలపై సీఎం సమీక్ష

నవతెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ఎలా జరుగుతోంది. ప్రజల నుంచి స్పందన ఎలా వస్తోంది. పోలింగ్ నాటికి ఎట్లుంటం. శాసనసభ ఎన్నికల పోలింగ్ ఈ నెల 30న ఉండడంతో పార్టీ తీరును ప్రచారాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరా తీసినట్లు తెలిసింది. ఇటీవల నర్సాపూర్లో ఎన్నికల ప్రచారాన్ని ముగించుకొని కాన్వాయ్‌లో గజ్వేల్ మీదుగా వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి ఆ రోజు నుంచి ప్రజల నుంచి వస్తున్న స్పందన... ప్రభుత్వ పథకాల ప్రచారం ప్రజలకు చేరుతుందా? అనేదానిపై ఆరా తీసినట్లు సమాచారం. గజ్వేల్ నియోజకవర్గంలోని ఉమ్మడి ఏడు మండలాలలో ముఖ్య నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నట్లు ఇప్పటికే సీఎం కేసీఆర్ దృష్టికి మంత్రి హరీశ్‌రావు తీసుకపోయినట్లు తెలిసింది. ఇతర పార్టీల ప్రచార తీరును వెనక్కి నెట్టేలా ఉండాలని సూచించినట్లు సమాచారం. పది సంవత్సరాలలో గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి.. జరగబోయే అభివృద్ధిపై ప్రజలకు క్షేత్రస్థాయిలో వివరించాలని సూచించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. పోలింగ్ కేంద్రాల స్థాయి ప్రచారం మంచి ఫలితాలు ఇస్తుందని ఆయన చెప్పినట్లు తెలిసింది. రెండు రోజులుగా బీఆర్ఎస్ నాయకులు పోలింగ్ బూత్ స్థాయిలో ప్రచారం జోరుగా సాగిస్తున్నారు.నియోజకవర్గంలో మిగతా పార్టీల ప్రచారం తీరును అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. గజ్వేల్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఎడ్యుకేషన్, మిషన్ భగీరథ, రోడ్లు, భవనాలు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి తో పాటు నియోజకవర్గంలోని ములుగులో ఉన్న యూనివర్సిటీ, నియోజకవర్గానికి రానున్న పరిశ్రమలపై ప్రచారం నిర్వహించాలని సూచించినట్లు సమాచారం. మూడోసారి అధికారం ఖాయమని నాయకులంతా కలిసి పని చేస్తే మరింత అభివృద్ధి చేసుకునే అవ కాశం ఉంటుందని అన్నట్లు తెలిసింది. నిర్వాసితులను పూర్తిస్థాయిలో ఆదుకునేందుకు ఇప్పటికే హామీ ఇచ్చామని వారిని మరింత అవగాహన కల్పించాలని అన్నట్టు తెలిసింది. అన్ని సామాజిక వర్గాలకు గజ్వేల్ నియోజకవర్గంలో పెద్దపీట వేస్తున్నామని మళ్లీ అధికారం మనదే కాబట్టి మిగతా వర్గాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారం కృషి చేద్దామని సీఎం అన్నట్లు పార్టీ వర్గాల ద్వారా అందిన సమాచారం. గజ్వేల్ నియోజకవర్గంలో రెండు రోజులుగా బీఆర్ఎస్ నేతలు ప్రజాప్రతినిధులు ఉదయం నుండే గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. ప్రతి 100 ఓట్లకు ఇద్దరి చొప్పున కార్యకర్తలను నియమించి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, డిసిసిబి అధ్యక్షులు చిట్టి దేవేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఎలక్షన్ రెడ్డి, భూమిరెడ్డి, తూప్రాన్ లో భూపతి రెడ్డి, జగదేవ్పూర్ మండలంలో రాధాకృష్ణ శర్మ ప్రచార బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నాయకుల పనితీరుపై కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిస్థాయిలో గ్రౌండ్ రిపోర్ట్ తీసుకున్నట్లు సమాచారం.

లింగాపూర్ ఫీడర్‌కు మరమ్మతులు

నవతెలంగాణ-తొగుట

లింగాపూర్ ఫీడర్ మరమ్మతులలో భాగంగా సోమవారం విద్యుత్ నిలిపి వేస్తామని ఏడిఈ శ్రీనివాస రావు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుక్కాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని లింగాపూర్ ఫీడర్ 33/11 మరమ్మతులలో వలన సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కంపనీలకు, వ్యవసాయ ఫీడర్ పరిధిలలో గల తొగుట, తుక్కాపూర్, రాంపూర్, జప్తిలింగారెడ్డిపల్లి, వెంకట్రావుపేట, లింగాపూర్, మిషన్ భగీరథ, తిప్పరం, మంగోల్ గ్రామాల్లో అన్ని వ్యవసాయ, ఇండస్ట్రియల్ పరిధిలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు. రైతులు, ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించగలరని ఏడీఈ కోరారు.

బీఆర్ఎస్‌లో బీజేపీ, కాంగ్రెస్ నేతల చేరిక

పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి

నవతెలంగాణ-సిద్దిపేట



మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీజేపీ, కాంగ్రెస్‌లకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరి2న వారిలో నియోజకవర్గంలోని ఎల్లుపల్లి గ్రామానికి చెందిన బాలకృష్ణ రెడ్డి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, పుల్లూరు గ్రామానికి చెందిన ఉడుత మల్లేశం, రాష్ట్ర ఓబీసీ సెల్ జనరల్ సెక్రటరీ బయ్యారం కమలాకర్ రెడ్డి, బజరంగదళ్ జిల్లా అధ్యక్షులు విజయ్, సిద్దిపేట మండల బీజేపీ సెక్రటరీ మోత్కూ సాయి కుమార్, తీన్మార్ మల్లన్న టీమ్ జిల్లా కన్వీనర్, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు స్వప్న, పురుమాండ్ల వెంకట్ రెడ్డి, అవినాష్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, సామల్ల నరేందర్ రెడ్డి తదితరులు చేరారు.

సొంతగూటికి తిప్పారం సర్పంచ్

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన తిప్పారం సర్పంచ్

నవతెలంగాణ-కొండపాక

ఉమ్మడి కొండపాక మండలం తిప్పారం గ్రామ సర్పంచ్ కర్రె లక్ష్మీరాజయ్య మంత్రి తన్నీరు హరీశ్‌రావు సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తిప్పారం గ్రామపంచాయతీ పరిధిలోని సింగారం మల్లన్న సాగర్ ముంపుకు గురికావడంతో ఆ గ్రామ సమస్యలు పరిష్కరించాలని చెప్పి లక్ష్మీ రాజయ్య మంత్రి హరీశ్‌రావును కోరారు దానికి మంత్రి మాట్లాడుతూ మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని, కేసీఆర్ భూ నిర్వాసితులను అన్ని రకాలుగా ఆదుకుంటారని, ఏమైనా సమస్యలు ఉంటే ఎన్నికల తర్వాత తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచ్ బచ్చలి మహిపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోల రవీందర్ ఉన్నారు.



అభివృద్ధిని చూసే చేరికలు

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ రామచంద్రాపురం



సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసే ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పటాన్చెరు శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజీలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు సంజీవ్, బీఎస్పీ నాయకులు సోహైల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర్ తదితరులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ 60 ఏళ్లలో సాధించని ప్రగతిని దశాబ్ది కాలంలో చేసి చూపించామని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, సీనియర్ నాయకులు సపాన దేవ్, పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరోసారి మోస పోవద్దు.. గోస పడొద్దు

మాజీ ఎమ్మెల్సీ ఫారూక్‌హుస్సేన్

నవతెలంగాణ-తొగుట



మాయ మాటలు చెపుతున్న బీజేపీ, కాంగ్రెస్‌లకు బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ ఫారూక్‌హుస్సేన్ అన్నారు. ఆదివారం మండలంలోని కాన్గల్‌లో ఎంపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయా లకు అతీతంగా సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాలకు అండగా నిలుస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లో ఉన్న చెరుకు ముత్యంరెడ్డి కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు అనారోగ్యంకు గురైతే ముత్తన్న నేనున్నా అని సీఎం కేసీఆర్ ఆయన ఇంటికి వెళ్లి అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారన్నారు. 2018లో ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ డోఖా చేస్తే ముత్యంరెడ్డి బీఆర్ఎస్‌లోకి వచ్చారన్నారు. చివరి శ్వాస వరకు ముత్యంరెడ్డి బీఆర్ఎస్‌లోనే ఉన్నారని, సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ముత్యం తనయుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి మూలంగా ఆయన ఆత్మ క్షోభిస్తుందన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట ఆత్మ కమిటీ చైర్మన్ లక్కరసు ప్రభాకర వర్మ, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, నరసింహారెడ్డి, పబ్బతి శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, కర్ణకార్, సుతరి రమేష్, ఐలయ్య అనిల్, బాలరాజు, మంగ నర్సింలు, ఆబిద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మొద్దు

నవతెలంగాణ-గజ్వేల్



బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సభ్యులు కళ్యాణ్కర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ లో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజలకు మోసం మాటలు చెబుతున్నారని, కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ఓట్ల సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ బిజెపి నాయకులు చిల్లర మాటలు మానుకోవాలన్నారు.

భారీ మెజారిటీతో హరీశ్‌రావును గెలిపించుకుందాం

నవతెలంగాణ-సిద్దిపేట



భారీ మెజారిటీతో మంత్రి హరీశ్‌రావును గెలిపించు కుందామని 8వార్డ్ కౌన్సిలర్ వరాల కవిత సురేష్ అన్నారు. ఆదివారం 8వ వార్డ్‌లో మంత్రికి ఓటు వేయాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్దిపేటను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపారన్నారు. ఎప్పుడు అందుబాటులో ఉండి, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ సహాయపడే నాయకుడు మంత్రి హరీశ్‌రావు అని అన్నారు. సిద్దిపేట ప్రజలే తన కుటుంబ సభ్యులుగా భావించే హరీశ్‌రావుని రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించుకుందామన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



నవతెలంగాణ జోగిపేట

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆదివారం జోగిపేట పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువలేనివి అన్నారు. అనంతరం జోగిపేట లో పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశం, ప్రవీణ్, సురేష్, శ్రీనివాస్, కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, రవి, రాములు, మధు, సతీష్, శంకర్, నాగరాజు, చందర్, దుర్గేష్, రాజు, యాదగిరి, అనిల్ రాజ్, గోహేర్, అలి ఆ బాస్, అక్బర్, అనిల్, లక్ష్మీనారాయణ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

హరీశ్ 1.50 లక్షల మెజారిటీ ఖాయం



నవతెలంగాణ-నంగునూరు

మంత్రి హరీశ్‌రావుకి లక్షన్నర మెజార్టి ఖాయమని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం నంగునూరు మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాజగోపాల్‌పేట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, జడ్పీటీసీ తడిసిన ఉమా, సర్పంచ్ ఏలా రాజేంద్ర, ఎంపీటీసీ జాజల సుమలత చందు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, నాయకులు బద్దిపడగ కిష్టారెడ్డి, వేముల వెంకట్‌రెడ్డి, కూతురు రాజిరెడ్డి, దువ్వల మల్లయ్య, రాగుల సారయ్య, మహిపాల్ రెడ్డి, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, గోవిందారం రవి, రంగు రాజు గౌడ్, కమాల్ షరీఫ్, కొనేటి సత్యం, పరమాండ్ల మల్లేశం, బాలకిషన్, ఇజారోద్దీన్, రవీందర్, రాంచంద్రం, మహిళా నాయకురాలు గుడికందుల పద్మ, రాములమ్మ పాల్గొన్నారు.

వధువు వివాహానికి పుస్తె మట్టెల అందజేత

నవతెలంగాణ-జగదేవపూర్



మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన వరిమడ్ల అంజవ్వ చంద్రయ్యల కూతురు అఖిల వివాహానికి మండల సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ రాచర్ల నరేష్ సహకారంతో స్థానికులు ఉప్పలయ్య, బిక్షపతి, శేఖర్ చేతుల మీదుగా పుస్తే మెట్టలు ఆదివారం అందజేశారు. పుస్తె మట్టెలు బహూకరించి నందుకు గాను తల్లిదండ్రులు సర్పంచ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అందించిన వారిలో వర్కొల్ల బాలరాజ్ బోగర్ల ఈదులు, కాజామియా, అంజయ్య ప్రశాంత్, ప్రవీణ్, లింగం ఉన్నారు.

సీఎం కేసీఆర్‌కు లక్ష మెజార్టీ తీసుకొస్తాం

నవతెలంగాణ-గజ్వేల్



సీఎం కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దుంబాల అరుణ భూపాల్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు రజిత గౌడ్, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ స్రవంతి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఇంటింటి ప్రచారాన్ని మహిళా కౌన్సిల్ సభ్యులు అందరూ కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బీజేపీ, కాంగ్రెస్‌లకు చోటు లేదన్నారు. నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్లు కూడా రావని, సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీ వస్తుందన్నారు. ప్రతి కార్యకర్త సీఎం కేసీఆర్ గెలుపుకు నడుం బిగిస్తున్నారన్నారు. ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్‌లకు బలం లేదని, కేవలం బీఆర్ఎస్ అభివృద్ధి బలం ఒక్కటే ఉందని పేర్కొన్నారు.

జీఎంఆర్ సహకారంతో సదర్ ఉత్సవాలు



నవతెలంగాణ - గుమ్మడిదల

గుమ్మడిదల మండ ల కేంద్రంలో యాదవులు ఎలుక కృష్ణ యాదవ్, శ్రీకాంత్ యాదవ్ శ్రీనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సహ కారంతో సదరు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సోదరునీ కుమారుడు గూడెం సంతోష్ రెడ్డి, మారేడ్పల్లి సతీష్ యాదవ్, శ్యామ్ యాదవ్, గ్రామ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి తో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, చెన్నం శెట్టి సూర్యనారాయణ, ఉదయ్ కుమార్, అల్లుడు దాసరి శంకర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాయకులను ఎలుక కృష్ణ యాదవ్ శాలువాలతో సత్కరించారు. దున్నపోతుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రామ యాదవులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-బెజ్జంకి : నేడు తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు బిగుల్ల దుర్గ సుదర్శన్ అదివారం తెలిపారు. ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హజరవుతున్న దృష్ట్యా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవ్వాలని విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి ప్రదాత కేసీఆర్


నవతెలంగాణ-గజ్వేల్



నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత సీఎం కేసీఆర్ విజయాన్ని ఎన్ని పార్టీలు కొత్త వేషం కట్టిన ఆపలేరని బూరుగు పల్లి సర్పంచ్ వంటేరు విజయవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో గత తొమ్మిది సంవత్సరాలుగా గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిని ప్రతిపక్షాలు కంటి ఆపరేషన్ చేసుకొని కొత్త కన్నదాలు పెట్టుకొని చూడాలన్నారు. సీఎం కేసీఆర్ లేకపోతే 50 సంవత్సరాల అభివృద్ధి గజ్వేల్‌లో ఎలా జరిగేదని ఒక్కసారి ప్రతిపక్షాల ఆలోచించుకోవాలన్నారు. డబ్బు సంచుల కోసం పార్టీలు మార్చి అభివృద్ధిని విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు.

మీకు తెలుసా !

గజ్వేల్‌లో 1957 నుంచి 2009 వరకు కాంగ్రెస్ అభ్యర్థులు తొమ్మిదిసార్లు విజయం సాధించారు. టీడీపీ నాలుగుసార్లు గెలిచారు. 2014, 2018లో బీఆర్ఎస్ అభ్యర్థి రెండుసార్లు గెలిచి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. 1962లో జి.సైదయ్య స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. 1952లో పీడీఎఫ్ పార్టీ తరపున గెలిచారు.



ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ ప్రకటించాలి



నవతెలంగాణ-సిద్దిపేట ప్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన డిఏలు ప్రకటించాలని ఎస్టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతరెడ్డి అన్నారు. ఆదివారం సిద్దిపేటలో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రమోషన్లతో కూడిన బదిలీలు కావాలన్నారు. పండిట్, పిఈటి పోస్టు అప్గ్రేడ్ చేసి న్యాయబద్ధమైన సమస్యను పరిష్కరించాలన్నారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 29, 30న ఎన్నికల విధులు నిర్వర్తించి అర్ధరాత్రి పూట తమ నివాసాలకు వెళ్లే ఉద్యోగులకు మరుసటి రోజు డిసెంబర్ 1న సెలవు ప్రకటించాలన్నారు. జిల్లా అధ్యక్షులు పట్నం భూపాల్, ప్రధాన కార్యదర్శి మట్టపల్లి రంగారావు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సాబెర్ అలీ, కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు మ్యాడ శ్రీధర్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, యాదగిరి, ఉంద్రాల రాజేశం, లింగారెడ్డి, గురువయ్య,శ్రీనివాస్ రవీందర్, కరీం, హరిదాస్, రాములు, రాజకుమార్, మహిపాల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

నవతెలంగాణ-మర్కుక్



ఎన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఎంపీపీ పాండు గౌడ్, బీఆర్ఎస్ బీసీసెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజులు అన్నారు. ఆదివారం గజ్వేల్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో బీఆర్ఎస్ ప్రజా సంక్షేమ మేనిఫెస్టోను వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఎన్నికలు రాగానే కండువాలు మార్చుకొని వచ్చే బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే మోసానికి గురైతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్, బీఆర్ఎస్ నాయకులు రాజేష్ గౌడ్, కిష్టగౌడ్, నరేందర్ రెడ్డి, తాడూరి స్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మురళి తదితరులున్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి

- ఇంటింటి ప్రచారంలో సునీతాలక్ష్మారెడ్డి

నవ తెలంగాణ- వెల్దుర్తి



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు మరోసారి ఓటు వేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని నర్సాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మాసాయిపేట మండల పరిధిలో కొప్పులపల్లి నాగసానిపల్లి బొమ్మారం స్టేషన్ మాసాయిపేట్ మాసాయిపేట్‌తో పాటు మరికొన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఇతర నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఎంతో సేవ చేసిందన్నారు. మూడోసారి కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మధ్య వాగ్వాదం

నవతెలంగాణ-మిరు దొడ్డి



బీఆర్ఎస్, బీజేపీ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్న ఘటన అక్బర్ పేట భూంపల్లి మండలంలో చోటు చేసుకుంది. దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్‌పేట భూపల్లి మండలం రుద్రారం గ్రామంలో పార్టీ జెండాలు కట్టే సమయంలో ఇరు పార్టీల నాయకుల మధ్య గొడవ చెల్లారేగింది. బీజేపీకి చెందిన మురళి స్వామి, బిక్షపతి బీఆర్ఎస్‌కి చెందిన అశోక్, రాజుపై దాడి చేయడం జరిగిందని ఆరోపించారు. బీజేపీ నాయకులు గ్రామంలో ప్రచారం చేసుకుంటే ఎలాంటి గొడవలు లేకుండా సహకరించామని, బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తే ఓర్వలేక బీజేపీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు వాపోయారు. గొడవ జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామానికి చేరుకున్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి బీర్ఎస్ లో చేరిక

నవతెలంగాణ-తొగుట



కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు బీర్ఎస్‌లో చేరినట్లు వైస్ ఎంపిపి భాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య తెలిపారు. ఆదివారం మండలంలోని తుక్కపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు చెరుకు బల్ రెడ్డి, కాన్గల్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు వర్ధ నరేష్‌లు మెదక్ పార్లమెంటు సభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చెరుకు లక్ష్మారెడ్డి,నాయకులు కుమార్ తదితరులు ఉన్నారు.

గడపగడపకి ధర్మసమాజ్



నవతెలంగాణ-దుబ్బాక/దుబ్బాక రూరల్

బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాజకీయ, సామాజిక న్యాయం ధర్మ సమాజ్ వల్లే సాధ్యపడుతుందని ఆ పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వెంకట ప్రసన్న స్పష్టం చేశారు. ఆదివారం దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేటలో గడపగడపకి ధర్మసమాజ్ పార్టీ- ధర్మ యుద్ధం పేరిట ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. 10 వాగ్దానాలతో కూడిన డీఎస్పీ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మండల నాయకులు అనిల్, కనకరాజు, ఎల్లం, చందు, లక్ష్మణ్, దీపక్ పాల్గొన్నారు.

కేసీఆర్‌కు మెజార్టీ ఖాయం



నవతెలంగాణ-గజ్వేల్

ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో కేసీఆర్‌కు భారీ మెజార్టీ ఖాయమని మున్సిపల్ కౌన్సిలర్ బాలేష్ అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్‌లో కేసీఆర్‌కు భారీ మెజార్టీ ఇస్తామన్నారు. గత పది సంవత్సరాలుగా అనేక అభివృద్ధి పనులు చేపట్టామని వార్డును అన్ని రంగాలు అభివృద్ధి చెందిందన్నారు. నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 14 వార్డులో కౌన్సిలర్ ఆస యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడప గడపకు తిరుగుతూ సీఎం కేసీఆర్ , బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పజ్రలకు వివరించారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

బీఆర్ఎస్‌కి బై బై చెపుదాం



నవతెలంగాణ-సిద్దిపేట

ఇక బీఆర్ఎస్‌కి బై బై చెపుదామని, కాంగ్రెస్‌కి ఓటేసి 6 గ్యారంటీలను ప్రతి వ్యక్తి పొందాలని కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ ఓటర్‌లను కోరారు. ఆదివారం పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, యువత వికాసం విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్ నేషనల్ పాఠశాల, ఇందిరమ్మ ఇల్లులు ఇస్తామన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నాయకులవి దొంగ మాటలు



నవతెలంగాణ-మిరుదొడ్డి

బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు దొంగ మాటలని జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సతీమణి మంజులత అన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని అల్మాస్పూర్, జంగపల్లి, వీరారెడ్డిపల్లి, మాదన్నపేట, కాజీపూర్, బేగంపేట, భూంపల్లి, రుద్రారం గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి చేస్తుందని, దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కొత్త ప్రభాకర్ రెడ్డితోనే సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రైతులకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర సీఎం కేసీఆర్ ప్రాజెక్టుల నిర్మాణంతో రైతులకు సాగునీరు అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గం సమీపంలో ఉన్న కూడవెల్లి వాగు ఎల్లవేళల జీవనదిలా ప్రవహిస్తుందంటే రాష్ట్ర కేసీఆర్ పుణ్యమే అన్నారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు ఉపఎన్నికల్లో ఇచ్చిన ఈ ఒక్క హామీని కూడా అమలుపరచకుండా మళ్ళీ ప్రజల్లోకి రావడం సరికాదన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు మంజుల నరసింహారెడ్డి, యాదగిరి, వెంకట్‌రెడ్డి, మమత మధు, అనసూయ ప్రతాప్, భాగ్యలక్ష్మి వెంకటయ్య, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు బాల మల్లేశంగౌడ్, భాగ్య చిరంజీవి, మండల అధ్యక్షులు జీడిపల్లి రవి, ఎంపీపీ సాయిలు, బీఆర్ఎస్ నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్, వెంకటరెడ్డి, బాలకృష్ణ, సురేష్‌గౌడ్ ఉన్నారు.

డబ్బు, మద్యం తరలిస్తే చర్యలు తప్పవు



నవతెలంగాణ-కోహెడ

ఎలాంటి ఆధారాలు లేని డబ్బు, మద్యం తరలిస్తే చర్యలు తప్పవని కోహెడ ఎస్సై తిరుపతి అన్నారు. ఆదివారం మండలంలోని నాగసముద్రాల ఎక్స్ రోడ్ వద్ద కేంద్ర బలగాలతో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బు, మద్యం, మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పూర్తిచేశామన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్‌లు రమేష్, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

ప్రభాకర్‌రెడ్డి విజయం కోసం కృషి చేస్తాం



నవతెలంగాణ-దుబ్బాక

మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజయం కోసం కృషి చేస్తామని బీఆర్ఎస్ రాష్ట్ర సెక్రటరీ పంజాచలం ముదిరాజ్ తెలిపారు. ఆదివారం దుబ్బాక పట్టణ కేంద్రంలో మీడియాతో వారు మాట్లాడారు. ముదిరాజులకు సరైన ప్రాధాన్యమిచ్చింది సీఎం కేసీఆర్ సర్కార్ మాత్రమేనని, ముదిరాజుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడిన కేసీఆర్ సర్కార్‌కి తాము అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని, దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం తమ శక్తివంతం లేకుండా కృషి చేస్తామన్నారు. బీఆర్ఎస్ నాయకులు సోమారపు స్వామి, సంగం ప్రభాకర్ ముదిరాజ్, ఎస్ఎంసీ చైర్మన్ సిద్దిపేట రాజు ముదిరాజ్, ఎమ్మ నర్సింలు ముదిరాజ్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో దుబ్బాక విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-దుబ్బాక

హైదరాబాద్‌లో జరిగిన రెండవ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో దుబ్బాక విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. వెయ్యి మందికి పైగా పాల్గొన్న ఈ పోటీల్లో దుబ్బాక పట్టణానికి చెందిన యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ విద్యార్థులు రాచమల్లు చందన, దేమా లక్ష్మీ హాసిని, వనమా లోకేష్, వనమా యశ్వంత్‌లు అండర్ 10,13 ,14 విభాగాల్లో 4 బంగారు పథకాలను సాధించారన్నారు. వీరితో పాటు మాస్టర్ బురాని శ్రీకాంత్‌ను ద బెస్ట్ కోచ్ అవార్డుతో యూనివర్సల్ 369షోతో ఖాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారు ఘనంగా సన్మానించారన్నారు. ఈ కార్యక్రమంలో యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ ఫౌండర్ అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్, మాస్టర్ నగేష్, సాయికుమార్ ,గోపన్న, సురేందర్, శ్రీధర్ ఉన్నారు.

ముదిరాజ్‌లను చిన్నచూపు చూసిన కేసీఆర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ముదిరాజులకు ఒక్క టికెట్ కూడా ఇవ్వకుండా ముదిరాజుల సామాజిక వర్గాన్ని కేసీఆర్ అవమానించారని హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్‌లో ముదిరాజు, హమాలీ సంఘ కూలీలను కలిశారు. ఈ సంధ్భర్భంగా వారితో పొన్నం మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కేడం లింగ మూర్తి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిత్తారి రవి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కౌన్సిలర్ లు చిత్తారి పద్మ, పున్న లావణ్య సదీ, వల్లపు రాజు, నాయకులు భూర్గు కిష్ట స్వామి, ఎండి హసన్, మైదం శెట్టి వీరన్న, పచ్చిమట్ల రాధ, కమలమ్మ, పూదరి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతాయని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలంలోని గాంధీనగర్ గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, టిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికి చెప్పి కారు గుర్తుకు ఓటేసేలా చూడాలని కార్యకర్తలకు వివరించారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుంద్ర భారతి జనార్ధన్ పాల్గొన్నారు.

దుబ్బాక అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-దుబ్బాక/ దుబ్బాక రూరల్

దుబ్బాక అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం దుబ్బాక మండల పరిధిలోని ఆకారం, రగోత్తంపల్లి, గోసాన్‌పల్లి, శిలాజి నగర్, వెంకటగిరి తండా, రామక్కపేట గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పదేళ్ల క్రితం కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధే నేటికీ కనిపిస్తుందన్నారు. ఇక్కడి ఎంపీ, ఎమ్మెల్యేలు దుబ్బాక అభివృద్ధికి చేసిందేమి లేదన్నారు. కాంగ్రెస్‌తోనే దుబ్బాక అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని, చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌కి అండగా నిలవాలన్నారు. కాంగ్రెస్ దుబ్బాక మండలాధ్యక్షులు కొంగర రవి, ఉపాధ్యక్షుడు కద్దూరి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవ తెలంగాణ -దుబ్బాక

తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన సీఎం కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి సీఎం చేయాలంటే బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ ఇంచార్జి గుండు భూపేశ్ అన్నారు. ఆదివారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని 17, 18 వార్డుల్లో ఇంటింటి ప్రచారాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, బీఆర్ఎస్ నాయకురాలు కత్తి కార్తీకగౌడ్‌తో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 17 వ వార్డు కౌన్సిలర్ పులిగారి కల్పన ఎల్లంలు ఇంటింటి తిరుగుతూ కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు పల్లె వంశీకృష్ణ గౌడ్,తుమ్మ భానుచందర్, గోనె మధు, పండు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ శ్రేణులు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శానకొండ శ్రవణ్, లింగాల శ్రీనివాస్, మంకాలి ప్రవీణ్, బండిపెల్లి రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-గజ్వేల్

మండలంలోని పిడిచేడు గ్రామంలో కుర్మ కొత్త మల్లవ్వ అనారోగ్యంతో చనిపోవడం పోవడంతో ఆ కుటుంబానికి గజ్వేల్ జెడ్పిటిసి పంగ మల్లేశం ఆదివారం ఆర్థిక సాయం అందించారు. మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు వారి ఇంటికి వెళ్లి పరమార్శించి వారికి ఆర్థిక సహాయం అందించామన్నారు. కార్యక్రమంలో పిడిచేడ్ గ్రామ సర్పంచ్ మన్నే శిల్పాఅశోక్, పిడిచేడ్ గ్రామ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ పసులాది రమేష్, దౌలాపురం నర్సింహా రెడ్డి గజ్వేల్ మాజీ, ఎంపీపీ చిన్న మల్లయ్య, వార్డు మెంబర్లు బక్కయ్య, స్వామి, పంగ రాజు, సీనియర్ నాయకులు మన్నే ప్రభాకర్, పసులది స్వామి, నీల సత్తయ్య, నీల స్వామి పాలొన్నారు.



తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ చంద్రారెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్‌లో పార్టీ మున్సిపల్ అధ్యక్షులు వి.హన్మంత్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డికి మద్దతుగా ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, స్థానిక నాయకులు సత్తి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, జంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విభిన్న సంస్కృతీ సాంప్రదాయాలకు నిలయం పటాన్‌చెరు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అంగరంగ వైభవంగా ఛట్ పూజ ప్రారంభం
- సాకి చెరువు కట్టపై ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

విభిన్న సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా పటాన్‌చెరు నియోజవర్గం వెలసిల్లుతున్నదని.. అన్ని వర్గాల ప్రజలను గౌరవించే గొప్ప సాంప్రదాయం తెలంగాణ ప్రజలదని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజా సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నావన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సంక్షేమ పథకాన్ని అర్హులందరికీ అందజేస్తున్నామన్నారు. డబుల్ బెడ్ రూమ్



ఇళ్ల కేటాయింపులను ప్రాధాన్యత అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే మనోజ్ కుమార్, స్థానిక కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సందీప్‌షా, సంజయ్ సింగ్, జై కిషన్ తదితరులు పాల్గొన్నారు.

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **GUDEM MAHIPAL REDDY**
H.No:6-3, RAM MANDIR ROAD, BHAGATH GALLI
PATANCHERU TOWN AND MANDAL
SANGAREDDY DISTRICT, TELANGANA-502319.

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**

Name of Election : **GENERAL ELECTIONS TO TELANGANA LEG ISLATIVE ASSEMBLY-2023**

*Name of Constituency : **40-PATANCHERU**

I GUDEM MAHIPAL REDDY (name of candidate), a candidate for the abvoementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

Sl.No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	-NA-	-NA-	-NA-	-NA-

(B)Details about cases of conviction for criminal offences

Sl. No	Name of court & date(s) of Orders (s)	Description of Offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	C.C.No:320/2015 Hon'ble Additional Judicial First Class Magistrate at Sangareddy Issued orders for conviction on dated: 10.12.2015	Sec.447,342,504,506 &386 IPC 447 IPC- (Trespass)-fine of Rs. 500/- in default to under simple imprisonment of one month 342IPC(wrongful confinement) simple imprisonment for a period of Six months 504 IPC (Intentional insult with intent to provoke breach of peace) simple imprisonment for a period of one year. 506 IPC(Criminal intimidation) simple imprisonment for a period of two years & 386 IPC--(Extortion by putting a person in fear of death or grievous hurt)-simple imprisonment for a period of two years and six months.	Conviction and sentence was quashed by Hon'ble High Court vide Criminal petition No.10288 of2021 on 17.03.2022 and criminal Appeal No.156/2015 on the file of Hon'ble II Additional District & Sessions Court at Sangareddy, Appeal was closed on 13.04.2022 basing on the Hon'ble High Court of Telangana Quash orders in Criminal petition No.10288 of 2021 dated: 17.03.2022. Aggrieved by the same some third party without any right or interest had filed a special leave petition (Crl) Dairy No:19907 of 2023 on the file of Hon'ble supreme Court of India and the same has been dismissed by the Hon'ble supreme Court on 31.10.2023

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-జహీరాబాద్



మండలంలోని చలేపల్లి గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీని వీడి.. బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాటాడుతూ.. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి పథకాలను చూసి.. బీఆర్ఎస్‌లో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్ డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, ఎన్నికల ఇంఛార్జి దేవీప్ర సాద్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప తదితరులు ఉన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన క్రాంతి కిరణ్



నవతెలంగాణ-జోగిపేట

ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో అందోల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అందోల్ సమీపంలోని డీల్ గార్డెన్స్‌లో వెండికోల్‌కు చెందిన పార్టీ కార్యకర్తల బంధువుల వివాహంలో ఎమ్మెల్యే పాల్గొని.. నవ దంపతులు మధు-నరేందర్‌లను ఆశీర్వదించారు. అలాగే చౌటకూరు మండలంలోని సుల్తాన్‌పూర్ సమీపంలో ఉన్న ఫంక్షన్ హాల్‌లో లాల్ సింగ్ నాయక్ తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు రాణా రాథోడ్ సోదరుడు కూతురి నర్మదా వివాహ వేడుకల్లో పాల్గొని నవ దంపతులు నర్మదా, శ్రీనివాస్‌లకు ఆశీస్సులు అందజేశారు. అల్లాదుర్గ్ మండలం బహిరందిబ్బలో బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ రమేష్ సోదరుడు శ్రీనివాస్ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నూతన వదూవరులు శ్రీలత, శ్రీనివాస్‌లకు ఆశీర్వాదం అందజే శారు.ఈ కార్యక్రమంలో టీఎస్ టీపీసీ చైర్మెన్ మఠం భిక్షపతి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ కాశినాథ్, బీఆర్ఎస్ నాయ కులు సేనా రాథోడ్, గిరిదర్ అమర్, కిషన్, జైసింగ్ తదితరులు పాల్గొన్నారు.

15, 17 వార్డుల్లో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-జోగిపేట



అందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలోని 15,17 వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ, మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, మాజీ మార్కెట్ చైర్మెన్‌లు మల్లికార్జున్, నాగభూషణం, 15 వార్డు కౌన్సిలర్ లక్ష్మీబాయి, మాజీ ఎంపీపీ రామా గౌడ్, పట్టణ అధ్యక్షుడు సార శ్రీధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కారు గుర్తుకు ఓటేద్దాం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

కారు గుర్తుకు ఓటేద్దాం.. మహిపాల్ రెడ్డిని గెలిపిద్దాం అని కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. బొల్లారంలోని వినాయకనగర్ కాలనీలో బీఆర్ఎస్ కార్యాలయం వద్ద ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వందమంది బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం వినాయకనగర్ కాలనీ 14వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌లోకి పీఏసీఎస్ మాజీ చైర్మెన్, సర్పంచ్‌లు

నవతెలంగాణ-కంగ్టి



కంగ్టి పీఏసీఎస్ మాజీ చైర్మెన్ మనోజ్ పాటిల్, మాజీ సర్పంచ్ భీమప్పలు కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ కుమార్ శెట్కార్, సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంతకాలం ఆ పార్టీలో తగిన గౌరవం దక్కలేదని నియంతపాలన సాగించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని.. ఈ పార్టీలోకి వచ్చామన్నారు. మచ్చలేని నాయకుడు సంజీవరెడ్డి అని.. ఆయన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

వేతనంతో కూడిన సెలవు..

నవతెలంగాణ-మెదక్



రాష్ట్ర ఎన్నికలలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహించనున్న ముందు రోజు అనగా ఈ నెల 29న పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసిన జిల్లాలోని ప్రభుత్వ విద్య సంస్థలకు, కార్యాలయాలకు, ఎన్నికల పోలింగ్ 30వ తేదీన అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలు, కార్యాలయాలు, పరిశ్రమలకు వేతనంతో కూడిన కార్మిక సెలవును ప్రకటించినట్టు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ఓట్లు లెక్కింపు కేంద్రమైన మెదక్ జిల్లా, హవేలీఘనపూర్ మండలంలో గల వైపిఆర్ కళా శాలకి, ఓట్ల కౌంటింగ్ కు ఒక రోజు ముందు డిసెంబర్ 2న, ఓట్ల లెక్కింపు రోజైన డిసెంబర్ 3న వేతనంతో కూడిన సెలవును ప్రకటిస్తున్నట్టు తెలిపారు.

అభివృద్ధికి అడ్రస్ బీఆర్ఎస్



నవతెలంగాణ-జిన్నారం

బీఆర్ఎస్ అంటేనే అభివృద్ధికి అడ్రస్‌గా మారిందని జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్‌లు అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మండలంలోని జంగంపేట్, పెద్దమ్మ గూడెం జిన్నారం, నరిగూడెం, మంగంపేట్, ఉట్ల, దాది గూడెం, సోలక్పల్లి, రాళ్లకత్వ, రాళ్లకత్వ తాండ శివనగర్, ఇమామ్ నగర్ అందూర్ గ్రామాల్లో నేడు(సోమవారం) నిర్వహించే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి ప్రచార కార్యక్రమాల ను బీఆర్ఎస్ శ్రేణులు విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండ లాధ్యక్షులు నాయికోటి రాజేష్ సర్పంచులు ఆంజనేయులు ఖదీర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నరేందర్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు భీమ్రావు ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు

ఆడ బిడ్డ వివాహానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్‌కు చెందిన శాంతిరెడ్డి, వెంకటేశ్వరమ్మ దంపతుల కుమార్తె వివాహానికి కాంగ్రెస్ సీనియర్ నేత, మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్‌రెడ్డి రూ.10,000 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడ బిడ్డపెండ్లి కోసం ఆ ఇంటి అన్నగా నిలబడడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కాటారం శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ చంద్రశేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే రుణమాఫీ



నవతెలంగాణ-చిన్నకోడూరు

అధికారంలోకి రాగానే రుణమాఫీతో పాటు రైతు బంధు డబ్బులు అకౌంట్‌లలో జమ చేస్తామని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, చిన్నకోడూరు ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మల్లారం, సికింద్లాపూర్ గ్రామాలలో ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కామిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో హరీశ్‌రావు పక్షాన ప్రచారం నిర్వహించారు. గత ప్రభుత్వాల హయాంలో రైతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు అనేకమని, నేడు కాళేశ్వరం ద్వారా సాగు నీరు, 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరాతో వ్యవసాయం పండుగలా మారిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రైతుబంధు, రైతుబీమా ఇస్తున్న ఘనత కేవలం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎంపిసి చైర్ పర్సన్ వనిత రవీందర్ రెడ్డి, బారాస మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆకుల సుశీల, పిఏసిఎస్ చైర్మన్లు సదానందం గౌడ్, ములుకల కనకరాజు, వైస్ ఎంపిపీ కీసరి పాపయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాముని ఉమేష్ చంద్ర, మల్లారం గ్రామ సర్పంచ్ చుంచు జ్యోతి ఆంజనేయులు, సికింద్లాపూర్ సర్పంచ్ మొసర్ల జయవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి బాలయ్య, బారాస సీనియర్ నాయకుడు ముక్కిస సత్యనారాయణ రెడ్డి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు గాంధారి సరోజన, కార్యదర్శి రేగుల శివ్వమ్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాజ్‌కుమార్ రాజీనామా

నవతెలంగాణ-కోహీర్

జహీరాబాద్ ఎమ్మెల్యే గుర్తించకపోవడంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు మనియార్‌పల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకుడు రాజ్‌కుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా మనియార్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ఎనిమిదేండ్లుగా బీఆర్ఎస్ కోసం పని చేయడంతోపాటు పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపునకు కృషి చేశామన్నారు. అయినప్పటికీ ఎమ్మెల్యే తనను పట్టించుకోకపోవడంతో మనస్తాపంతో రాజీనామా చేసినట్టు చెప్పారు.

సీపీఐ(ఎం) వైపే ప్రజల చూపు

- మల్లికార్జున్ గెలుపు ఖాయం
- ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాజయ్య

నవతెలంగాణ-జిన్నారం

నిత్యం సమస్యల పరిష్కారానికి పోరాడే సీపీఐ(ఎం) వైపే ప్రజలు నిలుస్తున్నారని.. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్‌చెరు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లికార్జున్ గెలుపు ఖాయమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ని ప్రభుత్వాలు మారినా పటాన్చెరు నియోజకవర్గ సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. కాలుష్య సమస్య, వలస కార్మికుల అవస్థలు, కనీస వేతనాలు కరువైన కార్మికులు, విద్యా వైద్యం, రోడ్లు, ఇతరత్రా అన్ని రకాలుగా పటాన్‌చెరువు ప్రాంతం ఇంకా అభివృద్ధికి దూరంగానే ఉందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో మూడు వార్డులు ఉన్న పటాన్చెరు నుండి సంగారెడ్డి వరకు మెట్రో రైల్ సౌకర్యం కోసం సీపీఐ(ఎం) అనేక పోరాటాలు చేసిందన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన పటాన్చెరు నియోజకవర్గంలో అనేక పరిశ్రమల్లో కార్మిక చట్టాలు అమలుకు నోచుకోకపోవడం, పరిశ్రమలో ప్రమాదాలు జరుగుతున్న కార్మికులకు న్యాయం జరగకపోవడం, ఆశ వర్కర్లు అంగన్వాడీలు ఇతరత్రా అసంఘటిత రంగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజా గొంతుకై పోరాడుతున్న ఆ పార్టీ అభ్యర్థి మల్లికార్జున్‌ను భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని రాజయ్య విజ్ఞప్తి చేశారు.

గుమ్మడిదల : మండలంలోని బొంతపల్లి పారిశ్రామిక వాడతో పాటు వివిధ గ్రామాలలో సీపీఐ(ఎం) నాయకులు మల్లేశం, మహేందర్ రెడ్డిలు ప్రచార రథంతో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతుకగా పటాన్చెరు నియోజకవర్గం నుంచి మల్లికార్జున్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక, కర్షక, అంగన్వాడీ, ఆశా పంచాయతీ లాంటి కార్మికుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తున్నది సీపీఐ(ఎం) మాత్రమే అన్నారు. కాబట్టి సుత్తి కొడవలి నుక్కు గుర్తుకు ఓటు వేసి మల్లికార్జున్ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.



పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

- పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

నవతెలంగాణ-రామచంద్రాపురం

దేశంలో 18 శాతం ఉన్న పద్మశాలీలు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో శనివారం సాయంత్రం పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, రామచంద్రాపురం, భారతినగర్ కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కుల సంఘాల కోసం ఎన్నో కార్యక్రమాలను, పథకాలను చేపట్టిందన్నారు. పటాన్చెరువు నియోజకవర్గంలో పద్మశాలీల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. రామచంద్రాపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు తడుక నాగభూషణం మాట్లాడుతూ.. పద్మశాలీలు ఎక్కువ జనాభా ఉన్నప్పటికీ రాజకీయంగా ఎదగ లేకపోవడం మూలంగా ప్రాముఖ్యత కోల్పోతున్నామన్నారు. కుల బాంధవులందరూ ఐక్యతతో కార్యక్రమాలను నిర్వహించుకొని తమ సత్తా చాటి నాయకులకు మన ప్రాధాన్యత తెలియజేయాలన్నారు. రామచంద్రాపురం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇప్పటికే పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నామని, భవిష్యత్తులో కూడా సంఘం పరంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తామని దానికి అందరి సహాయ సహకారాలు ఉండాలని కోరారు. రామచంద్రాపురం పట్టణంలో పద్మశాలి సంక్షేమ భవనం కోసం నాయ కులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, పటాన్చెరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగరి అశోక్, పద్మశాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాకం మల్లేశం, రామచంద్రాపురం సంఘం ప్రధాన కార్యదర్శి నర్సింలు, గౌరవ అధ్యక్షులు అడ్వకేట్ గోవర్ధన్, శ్రీధర్ నాయకులు రాజు, లక్ష్మణ్, వెంకటేష్, కృష్ణ మరియు మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



24న ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి సైక్లింగ్ సెలక్షన్స్

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో 14, 17 సంవత్సరాలలోపు బాల, బాలికలకు ఈ నెల 24న ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి సైక్లింగ్ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రెటరీ రామేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అంతకపేట మండల కేంద్రంలో (హుస్నాబాద్ డివిజన్)లో ఉదయం 9 గంటలకు సైక్లింగ్ సెలక్షన్స్ ఉంటాయని, ఆసక్తి గల క్రీడాకారులు తమ వెంట ఒరిజినల్ బోనఫైడ్‌తో హాజరు కావాలని తెలిపారు. అండర్ 14 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 2010 జనవరి 1 తరువాత జన్మించినవారు, అండర్ 17 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 2007 జనవరి 1 తరువాత జన్మించిన వారు మాత్రమే పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఈ నెల 22న ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 14, 17 బాలబాలికల అథ్లెటిక్స్ సెలక్షన్స్ పట్టణంలోని ఎల్లంకి కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహిస్తారని, ఈ నెల 24న ఉమ్మడి మెదక్ జిల్లా టెన్నికాయిట్ క్రీడాకారుల ఎంపికలు 23న ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మల్టీపర్పస్ హై స్కూల్)మైదానంలో నిర్వహిస్తారని, ఆసక్తి గల క్రీడాకారులు ఒరిజినల్ బోనఫైడ్‌తో ఉదయం 9 గంటలకు హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాల కోసం బండారుపల్లి శ్రీనివాసులు 96187 11446, జంగపల్లి వెంకట్ నర్సయ్య 944192 5763, సంజీవ్ 9640760193, అథ్లెటిక్స్ సెలక్షన్స్ వివరాల కోసం వెంకట్ నర్సయ్య 970 4061543, ఉప్పలయ్య 9989862806లో సంప్రదించాలని సూచించారు.

ఎమ్మెల్యే జీఎంఆర్ ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-అమీన్‌పూర్

ఎన్నికల ప్రచారంలో భాగంగా అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్, ఐలాపూర్‌తాండా, పటేల్‌గూడ, కిష్టారెడ్డిపేట గ్రామాల పరిధిలోని వివిధ కాలనీల్లో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోడ్‌షోకు అద్భుతమైన స్పందన లభించింది. దారిపొడవునా తమ అభిమాన నేతకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను జోడెద్దుల పరిగెత్తిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుపుతున్నా రన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకున్న సీఎం కేసీఆర్ ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఇచ్చామన్న కాంగ్రెస్ పార్టీ 1200 మంది అమరుల త్యాగాలను బలి తీసుకుం దని విమర్శించారు. తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆవిర్భవించిన బీఆర్ఎస్‌ను ప్రజలు నిండుమనసుతో ఆశీర్వదించి మరోమారు అభివృద్ధికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు.

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో..

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని మధురానగర్, శ్రీసాయిరాం నగర్, శంకర్ హోమ్స్, తదితర కాలనీలలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, వైస్ చైర్మెన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్, సర్పంచులు కృష్ణ, నిలీశా శ్రీకాంత్, మల్లేష్, రవి, ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కేసీఆర్‌కు ఓటు వేద్దాం

నవతెలంగాణ-గజ్వేల్



తెలంగాణ సీఎం, గజ్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్ హ్యాట్రిక్ విజయం దిశగా ప్రచారంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 12వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్నట్టు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వార్డులో భారీ ఎత్తున మహిళలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్తూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణమును 50 సంవత్సరాల ముందుకు వెళ్లించారు. అభివృద్ధి చేసినందుకు కేసీఆర్‌కే ఓటు వేసి ఓటు విలువను కాపాడాలని వార్డు ప్రజలను కోరారు. ప్రచారంలో మహిళలు బతుకమ్మ ఆడుతూ కేసీఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అన్ని నియోజకవర్గాలలో విజయం సాధించి మళ్లీ తెలంగాణ సీఎంగా కేసీఆర్ ఉంటారాన్నరు. 12 వ వార్డు మిగతా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వార్డులకు ఆదర్శంగా నిలుస్తుందని 30న జరగబోయే ఎలక్షన్లలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని వార్డుల కంటే 12వ వార్డులో మెజార్టీ ఎక్కువ వస్తుందని తెలిపారు.



జిన్నారంలో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంతో పాటు వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణల ఆధ్వర్యంలో విస్తృత స్థాయి ప్రచా రాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని.. కాట శ్రీనివాస్ గౌడ్ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమన్నారు. ఇంటింటా తిరుగుతూ ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎంపీటీసీ జానా భాయ్, మాజీ సర్పంచ్ ఎంపీ అశోక్,వార్డు సభ్యులు నవ్య మహేందర్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిన్నారం మండల అధ్యక్షులు నరేందర్ గౌడ్, పల్లాటి భాస్కర్, విష్ణుమూర్తి, జిన్నారం మండల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

CPI-M

(బీరంగూడ మండే మార్కెట్) బహిరంగ సభ దృశ్యమాలిక

CPI-M

పటాన్‌చెరు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జె.మల్లిఖార్జున్ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు, డిజె నర్సింగరావు















